## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.26.04.2018.**

### సెక్యురిటీ గార్డుతో కలసి ఇనుప వస్తువులు దొంగతనం చేస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

### *వారివద్దనుండి సుమారు రూ.2 వేలు విలువైన చోరీ సొత్తు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.25.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, పాయకాపురం, రవీంద్ర థియేటర్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో రాత్రి సమయాలో కొత్తగా నిర్మింస్తున్న అపార్టిమెంట్‌కు సెక్యురిటీ గార్డుగా పని చేస్తున్న అతని సహాయంతో ఇద్దరు వ్యక్తులు కలసి ఫిలర్‌లో వేసే ఇనుప రాడ్డులు రింగులు దొంగిలించినట్లు వెల్లడి అయినది.

**నిందితుల వివరాలు:**

**1) విజయవాడ పెజ్జోన్‌పేటకు చెందిన బెల్లంకోండ నాగేంద్ర బాబు అలియాస్ బాబు(35)(సెక్యురిటీ గార్డు)**

**2) విజయవాడ, ఆర్.ఆర్ పేటకు చెందిన గొదా లింగమయ్య (23) (టాఫీ పని)**

**3) విజయవాడ, పెజ్జోన్ పేటకు చెందిన యలమంచిలి రాజేష్ (20) (బార్బర్ పని)**

పై నిందితులు ముగ్గురు స్నేహితులు వీరు చెడు వ్యసనాలకు అలవాటు పడి వారు సంపాదించన సంపాదన వారి వ్యసనాలకు సరిపోక తేలియగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో నాగేంద్ర బాబు కొత్తగా కడుతున్న అపార్టమెంట్‌కు సెక్యురిటీ గార్డుగా పనిచేస్తున్నాడు ఆ అపార్డమెంట్‌కు టాఫీ పని చేస్తున్న లింగమయ్య మరియు బాబు స్నేహితుడు అయిన రజేష్‌లు ముగ్గురు పథకం ప్రకారం రాత్రి సమయంలో ఎవరికీ అనుమానంరాకుండా కొత్తగా కడుతున్న అపార్టమెంట్ వద్ద ఉన్నటు వంటి ఫిలర్‌లో వేసే ఇనుప రాడ్డులు రింగులు దొంగలించడం జరిగింది. ఈ క్రమంలో పై ముగ్గురిని అరెస్టుచేసి దొంగిలించిన చోరీసొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పై జరిగిన దొంగతనానికి సంబంధించి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఈ కేసును అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో సిసిఎస్ పోలీసులు ది.25.04.2018న విజయవాడ, పాయకాపురం, రవీంద్ర థియేటర్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి దొంగిలింఇచిన రూ.2 వేలు విలువ గల ఫిలర్‌లో వేసే ఇనుప రాడ్డులు రింగులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --